ADFACTORS PR
Knowledge-driven communications

| Published Date: | 22 Aug 2018 | Publication: | Sakshi (Telugu) |
|---|---|---|---|
| Edition: | Chennai | Page No: | 10 |
| MAV/CCM: | 18660/31.1 | Circulation: | 26641 |

# క్విజ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

- విజేతగా సెయింట్ జూడ్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**కొరుక్కుపేట:** టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్) ఆధ్వర్యంలో టీసీఎస్- ఐటీ విజ్ పేరిట నిర్వహించిన ఇంటర్ స్కూల్ క్విజ్ పోటీల్లో తమిళనాడులోని కోటగిరికి చెందిన సెయింట్ జూడ్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యాళిని , హర్ష అగర్వాల్ బృందం విజేతలుగా నిలిచారు. చెన్నై, పుదుచ్చేరి , తిరువళ్లూరు, తేని, కన్యాకుమారి, నీలగిరి, వేలూరు, తిరువన్నామలై నుంచి విద్యార్థులు క్విజ్ పోటీల్లో దాదాపు 1200 మందికి పైగా పాల్గొన్నారు. వీరిలో చెన్నైకు చెందిన విద్యామందిర్-నుంగంబాక్కం, ఎస్ఆర్‌డీఎఫ్ వివేకానంద విద్యాలయ- చెన్నై, పీఎస్‌పీబీ స్కూల్ -నుంగబాక్కం, చెట్టినాడు విద్యాశ్రమం-చెన్నై ,సెయింట్ జాన్స్ స్కూల్ -బెసెంట్‌నగర్, కోటగిరికి చెందిన సెయింట్ జూడ్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఫైనల్స్‌కు ఎంపికయ్యారు.మంగళవారం చెన్నైలోని మ్యూజిక్ అకాడమీలో ఫైనల్స్ జరిగాయి. క్విజ్ మాస్టర్‌గా గిరి బాలసుబ్రమణ్యం వ్యవహరించారు. ఆరు జట్లకు ఐదురౌండ్లో పోటీలు నిర్వహించారు. 425 పాయింట్లతో కోటగిరికి చెందిన సెయింట్ జూడ్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యాళిని, హర్ష అగర్వాల్ విజేతగా నిలిచారు. ట్రోఫీతో పాటు బంగారు పతకాలు అందుకున్నారు. రూ. 60 వేలు గిఫ్టఓచర్ అందుకున్నారు.



**విజేతగా నిలిచిన యాళిని, హర్ష అగర్వాల్‌కు బహుమతులు అందిస్తున్న రాబర్ట్ జీ. బర్గీస్, సురేష్ రామన్**

రన్నరప్‌గా చెట్టినాడు విద్యాశ్రమం విద్యార్థులు ట్రోఫీతో పాటు వెండి పతకం, రూ. 40వేలు గిఫ్ట్ ఓచర్‌ను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూఎస్ కాన్సులేట్ జనరల్ -చెన్నై రాబర్ట్ జి . బర్గీస్, టీసీఎస్ చెన్నై ఆపరేషన్స్ హెడ్ అండ్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ రామన్ విజేతలకు బహుమతులు అందించారు. రాబర్ట్ జి. బర్గీస్ మాట్లాడుతూ విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్, యూఎస్ ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయన్నారు. భారతీయుల మేదస్సును ప్రపంచదేశాలు కొనియాడుతున్నాయని ప్రసంశించారు. క్విజ్‌పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. సురేష్ రామన్ మాట్లాడుతూ, విజేతలుగా నిలిచిన చెన్నై రీజన్ విద్యార్థులను జాతీయ స్థాయి ఫైనల్స్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు